BHARATH SAMACHAR DIGITAL

11, డిసెంబర్ 2025, గురువారం

భారత్ సమాచార్

శ్రీశైలం కార్మికులకు ఉచిత బస్సులు ఏర్పాటు



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: శ్రీశైలం దేవస్థానంలో పనిచేస్తున్న కార్మికుల రవాణా సౌకర్యం కోసం ఉచిత బస్సు సేవలను తిరిగి ప్రారంభించిన దేవస్థానం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు వై. ఆశీర్వాదం ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఉచిత బస్సులు నిలిచిపోవడంతో ముఖ్యంగా మహిళా కార్మికులు రాత్రి వేళల్లో భద్రత, అధిక ప్రయాణ ఖర్చుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టీయూసీఐ నాయకుల విజ్ఞప్తి మేరకు అధికారులు వెంటనే స్పందించి, సుండి పెంట నుంచి దేవస్థానం వరకు పద్మావతి ఏజెన్సీ కార్మికుల కోసం ఉచిత బస్సులను తిరిగి ప్రారంభించారు. ఈ నిర్ణయాన్ని కార్మికులు హర్షించారు. తక్కువ వేతనాలు, భద్రత వంటి ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని టీయూసీఐ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

© 2025 Bharath Samachar